కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

విశాలాంధ్ర-తాడేపల్లి : జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నివారించే చర్యల్లో భాగంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు బుధవారం తాడేపల్లి పట్టణంలోని సీతానగరం ప్రాంతంలో తాడేపల్లి సీఐ, ఎస్ఐలు వంద మంది సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా ముందస్తు చర్యల్లో భాగంగా 100 మంది పోలీసులతో తనిఖీలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సరైన పత్రాలు చూపించని 15 వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తాడేపల్లి సీఐ కళ్యాణ్ రాజు తెలిపారు.

7 వరకు ఉచిత సమ్మర్ క్యాంప్‌లు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని మహిళా బాలల గ్రంథాలయం నందు జూన్ 7వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ క్యాంప్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బ రత్నమ్మ బుధవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి సుబ్బ రత్తమ్మ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 98 శాఖా గ్రంథాలయాలో ఉచిత సమ్మర్ క్యాంప్‌లు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కథలు చదవడం, కథలు చెప్పడం, సొంత కథలు రాయడం, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, పేపర్ క్రాఫ్ట్ ఇతర అంశాలపై ఉచితంగా శిక్షణ అందించి ప్రతివారం విద్యార్థినీ, విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మర్ క్యాంప్‌కు ప్రతి ఒక్క తల్లిదండ్రులు వారి పిల్లలను గ్రంథాలయాలకు పంపించి ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి.శకుంతల, గ్రంథాలయ సిబ్బంది పి.కోటేశ్వరి, సీహెచ్.లక్ష్మి, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

ఘనంగా నాటిక పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల పరిధిలోని వరగాని గ్రామంలో లావు వెంకటేశ్వర్లు, కల్లూరి నాగేశ్వరరావు కళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనిమిదవ ఆహ్వాన నాటిక పోటీలు అరవపల్లి వీరరాఘవయ్య కళా ప్రాంగణం నందు మంగళవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నాటిక పోటీలను వడ్లమాని రాజ్యలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజానికి సందేశాన్నిచ్చే ఇటువంటి నాటికలు నిర్వహించటం అభినందనీయమన్నారు. ఎనిమిది సంవత్సరాలుగా ఈ నాటికి పోటీ లను నిర్వహిస్తున్న పరిషత్ అధ్యక్షుడు పోపు నాగేశ్వరావుని ఆమె అభినందించారు. తొలుత ఈ పోటీలలో ఇంద్రప్రస్థ నాటకాన్ని ప్రదర్శిం చారు. ప్రేమ మోజులో పడి తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే యువత యువకులకు ఈ నాటకం ద్వారా అందించిన సందేశం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ లాటరీ మాంక్ వడ్లమాని రవిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరిషత్ గౌరవ అధ్యక్షులు రాఘువయ్య, రోటరీ ఎలెక్ట్ గవర్నర్ రాంప్రసాద్, కార్యదర్శి చెరుకూరి సాంబశివరావు, కమిటీ సభ్యులు బండరాంబాబు, కొర్లపాటి రామారావు, చెన్నుపాటి సురేంద్ర, పెదనం దిపాడు రోటరీ క్లబ్ అధ్యక్షులు కోదండరామిరెడ్డి, కార్యదర్శి వై రమ ణయ్య (రమణ), రొటీరియన్స్ కొల్లా సాంబశివరావు, పోపూరి లక్ష్మీనారాయణ, జాగర్లమూడి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానదిలో ఈత ఉత్సాహం

విశాలాంధ్ర-తాడేపల్లి : వేసవి ఎండల తాపంతో ఉండవల్లి కృష్ణానది కరకట్ట వెంబడి పీడబ్ల్యూడీ వర్క్ షాప్ పక్కన కృష్ణానదిలో బుధవారం ఉదయం యువకులు, పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా ఈత కొడుతూ సేద తీరుతున్నారు. వేసవి సెలవులు కావడంతో తల్లిదండ్రులు పిల్లలను తమతో పాటు తీసుకువచ్చి ఈత నేర్పుతూ ఉత్సాహంగా గడుపుతున్నారు.

71 మందికి కృత్రిమ చేతులు అమరిక

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న మంగళకరం కార్యక్రమం బుధవారం నాటికి మూడో రోజు చేరుకుంది. ఆంధ్ర ప్రదేశ్, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన 71 మందికి కృత్రిమ చేతులను అమర్చడం జరిగింది. వీరిలో అధిక శాతం విద్యుత్ షాక్‌తో చేతులు కోల్పోయినసట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ది హ్యాండ్ ప్రాజెక్టు ఫౌండర్ జర్మనీ దేశానికి చెందిన క్రిస్ గేల్, రోటరీ క్లబ్ అధ్యక్షులు అందె రేవంత్, చైర్మన్ అనిల్ చక్రవర్తి, నూతల పాటి వెంకటేశ్వరరావు, అందే మురళి, రావెల శ్రీనివాసరావు, ప్రగడ రాజశేఖర్, చెనుమోలుగోపాల్, కె.సుందరయ్యతదితరులు పాల్గొన్నారు.

జూన్ 1 నుంచి పది, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు : డీఈవో

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ 10వ తరగతి, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరుగునని గుంటూరు జిల్లా విద్యాశాఖధికారి పి శైలజ ఒక ప్రకటనలో తెలియజేశారు. సంబంధిత పరీక్షల హాల్ టికెట్లను జిల్లా లోని కోఆర్డినేటర్ల ద్వారా గాని లేదా వెబ్ సైట్ నందు నేరుగా డౌన్లోడ్ చేసుకొనగలరని తెలియజేశారు. పరీక్షలు మధ్యాహ్నం 2.30 నిమిషాల నుండి సాయంత్రం 5.30 నిమిషాల వరకు జరుగునని తెలియజేశారు. జిల్లాలోని సంబంధిత ఓపెన్ స్కూలు కోఆర్డినేటర్లు ఈ విషయ ంలో తగు చొరవ చూపవలసిందిగా జిల్లా విద్యాశాఖధికారి పి.శైలజ, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ కె. వెంకట రెడ్డి తెలియజేశారు.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలయజేయునది ఏమనగా ది.24-05-2024 శుక్రవారం మ॥ 3 గం॥లకు మంగళగిరి బ్రాంచినందు 282.00గ్రాములు కుదవ పెట్టిన పాత బంగారు నగలు మా మంగళగిరి బ్రాంచ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయినందున, వారందరికి మా వేలం పాట ప్రకటనలు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగినది. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి.ప్రూఫ్ వెంటతీసుకుని రావలెను. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి వుంటుంది. నిబంధనల కొరకు దయచేసి మా ఆఫీసు నందు సంప్రదించగలరు.

అరుణా ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 07-547, గుంటూరు రోడ్డు,
మంగళగిరి-522503, గుంటూరు జిల్లా.
సెల్: 88851 22355

PASSPORT MISSING

I, KAVALA SAI RAKESH S/o Chalapathi Rao, Resident of Door. No. 100-4-874, Budampadu, Guntur Dist, AP. I have Lost my Passport No: Z6551169. Missing Date 18-05-2024. Misplaced while Traveling from Narasaraopet to Perecharla Bus Stand, Guntur. if anyone found please contact: 8886312164.

స్ట్రాంగ్ రూమ్‌లను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ఆచార్యనాగార్జున యూనివర్సిటీలో గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం, ఏడు శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను బుధవారం సాయంత్రం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లాఎస్పీ తుషార్ దూడి, సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) స్వప్నిల్ జగన్నాథ్, గుం టూరు ఆర్డీఓ శ్రీకర్, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో డైక్‌మెన్ ఆడిటోరి యంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం పాత్రికేయులకు మీడియా సెంటర్ కొరకు ఏర్పాటు చేయు హాల్‌ను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. తదుపరి ఏఎన్‌యూలో జూన్ 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు హాజరయ్యే ప్రభుత్వ సిబ్బందికి, రాజకీయ పార్టీల ఏజెంట్లు, అభ్యర్థుల వాహనాల పార్కింగ్ స్థలం కొరకు యూనివర్సిటీలో స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం ఏఆర్‌ఓ భీమారావు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రాజలక్ష్మి పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై అధ్యయనం చేయాలి : కమిషనర్ కీర్తి చేకూరి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు విధి విదానాలను కౌంటింగ్ సిబ్బందితో పాటు అధికారులు కూడా సమగ్రంగా అధ్యయనం చేయాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి ఆదేశించారు. బుధవారం నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జూన్ 4న జరిగనున్న ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్, ఆర్ఓ మాట్లాడుతూ, జూన్ 4న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగుతుందని, విధులు కేటాయించబడిన అధికారులు ఓట్ల లెక్కింపుపై ఎన్నికల కమిషన్ మార్గదర్శ కాలను సమగ్రంగా అధ్యయనం చేయాలన్నారు. ఓట్ల లెక్కింపులో తొలుతగా పోస్టల్ బ్యాలెట్స్, సర్వీస్ ఓట్లు లెక్కించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్‌లో వ్యాలిడ్, ఇన్ వ్యాలిడ్ ఓట్లను ఎలా వేరు చేయాలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు సంబంధించిన సూచనలను ఆర్ఓలు, ఏఆర్ఓలు తప్పనిసరిగా చదివి అర్ధం చేసుకోవాలన్నారు. కౌంటింగ్ విధులు కేటాయించబడిన వారు తప్పనిసరిగా ఐడి కార్డులు ధరించాలని, కౌంటింగ్ కేంద్రంలోనికి సెల్ ఫోన్ అనుమతి లేనందున సెల్ ఫోన్ డిపాజిట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిఈఈని ఆదేశించారు. అలాగే కౌంటింగ్ కేంద్రంలో తగిన టేబుల్స్, ఇంటర్నెట్ కనెక్షన్, కంప్యూటర్లు, ఆపరేటర్లు ఉండేలా పర్యవేక్షణ చేయాలని ఈఈని, విధుల్లో ఉండే అధికారులు, సిబ్బందికి టిఫిన్, భోజన సదుపాయాలు కల్పించాలని డిఈఈని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ నుండి ఈవిఎంలు తీసుకొచ్చేందుకు, అధికారులు, లెక్కింపు సిబ్బంది, అభ్యర్థులు, ఏజంట్లు లెక్కింపు కేంద్రంలోనికి వచ్చేందుకు వేరువేరుగా మార్గాలు ఉండాలలని, అవసరమైతే బారీకేడింగ్ చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. కౌంటింగ్‌కు అవసరమైన మెటీరియల్‌ను చెక్ లిస్ట్ మేరకు సిద్ధం చేయాలని మేనేజర్ ని ఆదేశించారు. సమావేశంలో ఏఆర్ఓలు సునీల్ కుమార్, భీమరాజు, ప్రదీప్ కుమార్, వెంకట లక్ష్మీ, డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఈఈలు సుందర్రామిరెడ్డి, శ్రీనివాస్, డిఈఈ రమేష్ బాబు, మేనేజర్ ఎస్.ఎస్.ప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు, సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడవద్దు : ఎస్సై క్రాంతి కిరణ్

❑ గ్రామ ప్రజలు సమన్వయంతో ఉండాలి

విశాలాంధ్ర-మంగళగిరి : ఎటువంటి అసంఘటిత సంఘటనలు లేకుండా ముగిసిన ఎన్నికల పోలింగ్ విధానంలోనే ప్రజలు పార్టీలకు అతీతంగా కలిసి మెలసి ఉండాలని, రానున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో ప్రధాన ఘట్టమైన ఎన్నికల కౌంటింగ్ రోజున ఎటువంటి అల్లర్లకు పాల్పడకూడదని మంగళ గిరి రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ పెదవడ్లపూడి స్థానిక గ్రామ ప్రజలకు సూచించారు. ఎన్నికల ఓట్ల లెక్కింపుకు కొద్ది రోజులు మాత్రమే గడువు ఉండటంతో పై అధికారుల ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామాల్లో పోలీసులు ముందస్తు సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. పెదవడ్లపూడి గ్రామంలో బుధవారం రూరల్ ఎస్సై క్రాంతి కిరణ్ స్థానికులను కలిసి మాట్లాడారు. అన్ని పార్టీలకు చెందిన వారు ఎన్నికల కౌంటింగ్ రోజున సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. అల్లర్లకు పాల్పడవద్దని, ఎవరైనా అల్లర్లు సృష్టిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు ఎలా సహకరించారో కౌంటింగ్ రోజున కూడా సహకరించాలని ప్రజలకు ఎస్సై క్రాంతి కిరణ్ విజ్ఞప్తి చేశారు.

బెట్టింగ్‌ల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఓటింగ్ రికార్డు స్థాయిలో జరగగా బెట్టింగులూ అదే రీతిలో జరుగు తున్నాయని కొన్ని నియోజకవర్గాలపై కోట్లలో బెట్టింగు లావాదేవీలు నడుస్తున్నాయని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్రాంతి పండుగ తరహాగా ఎన్నికల బెట్టింగ్ రాయుళ్లు రంగంలోకి దిగారని, ఈ బెట్టింగుల నియంత్రణకు ఎన్నికల కమిషన్, పోలీసు యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని అవగా హన సంస్థ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో తిరిగి వైసీపీ అధికారంలోకి వస్తుందని, కాదు ఎన్డీయే కూటమే అధికారంలోకి వస్తుందని బెట్టింగ్‌లు కడుతున్నట్లు ఆయన చెప్పారు. ఇలా బెట్టింగులు రాష్ట్ర మొత్తం, గుంటూరు నగరంలో పెద్ద ఎత్తున సాగుతున్నయని ఆయన పేర్కొ న్నారు. ఐపీఎల్ మ్యాచ్ తరహాలో లక్షలాది రూపాయల నుంచి కోట్ల వరకు బెట్టింగుల పర్వం ఊపందుకుందని, వీటి నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని ధ్వజమెత్తారు. రాష్ట్ర మొత్తం మీద 15 వేల కోట్లపైగా బెట్టింగులు సాగుతున్నట్లు తెలుస్తోందని ఈసీ, పోలీస్ యంత్రాంగం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు సీఎం కావాలని పూజలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: చంద్రబాబు తిరిగి ముఖ్య మంత్రిగా రావాలని, గుంటూరు ఎంపీగా పెమ్మసాని చంద్ర శేఖర్, గుంటూరు పశ్చిమ నుంచి పిడుగురాళ్ల మాధవి, గుంటూరు తూర్పు నుంచి నసీర్ అహ్మద్ గెలవాలని కోరుకు ంటూ స్థానిక 51వ డివిజన్‌లోని రాముల వారి సన్నిధిలో టీడీపీ నాయ కులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చిట్టాబత్తిన చిట్టిబాబు, 51 డివిజన్ కార్పొరేటర్ ముప్పవరపు భారతి, టీడీపీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య, రాష్ట్ర ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు దయారత్నం, జిల్లా కార్యదర్శి మల్లం పూడిశ్రీనివాసరావు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి మహంకాళి నరసింహారావు, విశ్వ బ్రాహ్మణసంఘం కార్యదర్శి జంపని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక నెహ్రూ రోడ్డులోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ప్రతి రోజూ ఉదయం 8.00 గంటల నుండి 11.30 గంటల వరకు జరుగుతుందని గ్రంథా లయ నిర్వాహకులు తెలిపారు. వేసవి సెలవులను విద్యార్థులు పాఠ్యేతర కార్యాకలాపాలలో పరిచయం పొందడానికి ఇది ఎంతగానో దోహదపడతాయని చెప్పారు. పాఠశాల స్థాయి విద్యార్థులకు చదివే అలవాటు, గ్రంథాలయాన్ని సందర్శించే అలవాటు చేయడమే దీని ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహనీయుల జీవితచరిత్రలు, శతకపద్యాలు, నీతి కథలు విద్యార్థులకు నేర్పించడం, ఇండోర్ గేమ్స్, హాండ్ రైటింగ్ మొదలగుని విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి మనోవికాసానికి, విజ్ఞానానికి దోహదపడే గ్రంథాలయానికి తమ పిల్లలను పంపించవలసిందిగా కోరారు.

CHANGE OF NAME

I, GANTASALA SAI RAMA KRISHNA (Old Name), S/o.(Late) GHANTASALA SAMBASIVA RAO, Resident of Door No.8-7-35, Nehru Nagar 4/1th Line, Guntur, Guntur District - 522001, Guntur District, Andhra Pradesh. I have changed my name as GHANTASALA SAI RAMA KRISHNA (New Name) S/o.(Late) GHANTASALA SAMBASIVA RAO. Hereafter my name is known as GHANTASALA SAI RAMA KRISHNA (New Name) S/o.(Late) GHANTASALA SAMBASIVA RAO.

CHANGE OF NAME

I, MOWLANA HAFIZ MOHOMMED FAIZULLAH BAIG (Old Name), S/o. HAFIZULLAH BAIG, Resident of Door No.17-9-26/5, Azad Nagar 6th Lane, Anandapet, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name as MOHAMMED FAIZULLAH BAIG (New Name) S/o. HAFIZULLAH BAIG. Hereafter my name is known as MOHAMMED FAIZULLAH BAIG (New Name) S/o. HAFIZULLAH BAIG.

ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి అడుగులు

▲ ప్రధాన కూడలి ప్రాంతంలో ట్రాఫిక్ బోర్డులు
▲ పట్టణ ప్రజలు సహకరించాలని సీఐ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణంలో ప్రధాన కూడలి ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ బోర్డులను పట్టణ సీఐ ఎం.శ్రీనివాసరావు ఏర్పాటు చేయడం జరిగింది. నగర ంలో ప్రధాన కూడలి ప్రాంతాలైన ఎయిమ్స్ ఆసుపత్రికి వెళ్లే రోడ్డు, పాత బస్టాండు, తెనాలి వెళ్లే రోడ్డు, రాజీవ్ గృహ కల్ప రోడ్ ఆంజనేయ స్వామి దేవాలయం ఎదురుగా, ఆటోనగర్ ఆర్టీసీ గ్యారేజీ వెళ్లే రోడ్డు వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ట్రాఫిక్ బోర్డులను సీఐ ఏర్పాటు చేశారు. ఎస్ఆర్ఎం నుంచి వచ్చే బస్సులు పాత బస్టాండ్ వద్ద కాకుండా నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద నుంచి యూ టర్నింగ్ తీసుకోవాలని సీఐ వారికి తెలియజేశారు. అదేవిధంగా మెయిన్ బజార్, మిద్దె సెంటర్ వద్ద కూడా ట్రాఫిక్ బోర్డులను ఏర్పాటు చేసి ఎలాంటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ పోలీసు వారు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ బోర్డులను అనుసరించి వాటి ప్రకారం నడుచుకోవాలని, పట్టణ పోలీసులకు ప్రజలు సహకరించాలని సీఐ ఎం. శ్రీనివాసరావు కోరారు.

ప్రశాంత వాతావరణానికి సహకరించాలి

విశాలాంధ్ర-మేడికొండూరు: ఎన్నికల కౌంటింగ్ రోజు ప్రశాంత వాతావరణం లోకి ప్రజలంతా సహకరించాలని మేడికొండూరు సీఐ దార్ల జయకుమార్ అన్నారు. మేడికొండూరు పోలీస్ స్టేషన్ నందు బుధవారం వివిధ గ్రామాల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా సీఐ మాట్లాడుతూ మండలంలోని వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కౌంటింగ్ రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా సామరస్యంగా ఉండాలని ప్రత్యేకంగా గ్రామాల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకూడదని అలా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో ఏటువంటి ఘటనలుకు అవకాశం లేకుండా శాంతియుత వాతావరణం నెలకొల్పిలా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు సిఐ అన్నారు. మరి ముఖ్యంగా మండలంలోని పలు సమస్యతక ప్రాంతాల్లో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసినట్లు ప్రజలంతా ఎటువంటి అవాంఛనీయ సంఘటనకు పాల్పడకుండా పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

దళితుల తలరాతలు మార్చిన తొలి ఉద్యమ కారుడు భాగ్యారెడ్డి వర్మ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తరతరాలుగా అంటరానితనానికి, అవమానాలకు, అణచివేతకు గురికాబడ్డ దళితుల తలరాతలు మార్చిన తొలి ఉద్యమ కారుడు భాగ్యారెడ్డి వర్మ అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ పేర్కొన్నారు. అదేవిధంగా ఆయన ఆది హిందూ ఉద్యమ పితా మహుడు అని కొనియాడారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం, ఆంధ్ర, హైదరాబాద్‌లో దళితుల అణిచి వేతకు అవమానాలకు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమాన్ని ఉదృతం చేసిన గొప్ప మేధావి భాగ్యారెడ్డి వర్మ వెల్లడించారు. స్థానిక అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యాలయంలో భాగ్యరెడ్డి వర్మ 136వ జయంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యారెడ్డి వర్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభకు భీమ్ భారత్ జిల్లా కో-ఆర్డినేటర్ పసుమర్తి రమేష్ అధ్యక్ష వహించారు. ఈ కార్యక్రమంలో పారా రమేష్, జి.వందనమ్మ, నూతక్కి వెంకటేశ్వర్లు, బత్తుల అనిల్ బాబు, బురదగుంట సతీష్, చిన్నం డేవిడ్ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్య రక్షణకు పాటుపడాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానవుడు ప్రకృతి విధ్వంసానికి స్వస్తి చెప్పి జీవ వైవిధ్య రక్షణకు పాటుపడాలని పర్యావరణ ప్రచారకులు వి.సత్యన్నారాయణ పిలుపునిచ్చారు. ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో పటిష్ట చట్టాలతోనే జీవ వైవిధ్య మనుగడ 'అనే అంశంపై చర్చా కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జీవ వైవిధ్యాన్ని జాతీయ సంపదగా భావించాలని కోరారు. జీవ వైవిధ్య చట్టాలను క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. మానవునికి జీవ వైవిధ్యానికి అవినాభావ సంబం దం ఉందన్నారు. పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, పారిశ్రామీకీకరణ వలన సహజ వనరులపై తీవ్ర ఒత్తిడి పెరిగి భూగోళం కాలుష్యానికి గురవుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. విశ్రాంత జంతు శాస్త్ర శాఖాధిపతి డాక్టర్ ఆర్.రామచంద్రరావు మాట్లాడుతూ 21వ శతాబ్దంలో పర్యావరణ విధ్వంసం, జీవ జాతుల నష్టం పట్ల ప్రపంచ దేశాలన్నీ ఆందోళన వెలిబుచ్చుతున్నాయని వెల్లడించారు. ప్రపంచ దేశాలన్నీ హాజరైన కాప్ సమావేశం ఆధునిక జీవ వైవిధ్య సవాళ్ళను ఎదుర్కొనే దిశగా చర్చించిం దన్నారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, ముప్పాళ్ళ ప్రసాదరావు, వీసీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

పల్నాడులో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

- జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పల్నాడు జిల్లాలో వైసీపీ నేతలు సృష్టించిన హింసను ఖండిస్తూ అపహాస్యం పాలైన ప్రజాస్వామ్యాన్ని కాపాడమని గుంటూరు జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం టీడీపీ బీసీ నాయకులు లాడ్జి సెంటర్లోని అంబేద్కర్ విగ్రహా నికి వినతిపత్రం అందించారు. వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ అరాచకాలకు కేరాఫ్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి.. ఈవీఎం ధ్వంసం చేయడం పిన్నెల్లి దుర్మార్గానికి పరాకాష్టని అన్నారు. వీడియో బటకొచ్చేవరకు కేసు పెట్టకపోవడం పోలీసుల నిర్లక్ష్యమేనన్నారు. పల్నాడులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరాచకాలకు నిన్న బయటకొచ్చిన ఈవీఎం ధ్వంసం ప్రత్యక్షసాక్ష్యం, ఇంత స్పష్టంగా పిన్నెల్లి పోలింగు బూతులో చొరబడి ఈవీఎం మెషిన్ బద్దలు గొడితే, గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఈవీఎం ధ్వంసం చేశారంటూ పోలీసులు కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. పోలీసులకు పిన్నెల్లి అంటే ఎవరో తెలియదా, లేక పిన్నెల్లి అరాచకానికి మడుగులొత్తే ప్రయత్నమా అని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాలుగా వందలాది మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీవర్గాల వారిపై దాడులకు పాల్పడ్డారన్నారు. టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మద్దిరాల ఇమ్మానుయేల్ పిన్నెల్లి అరాచకానికి సహకరించి, కేసులు పెట్టకుండా వదిలేసి, నామమాత్రపు కేసులతో చేతులు దులుపుకున్న పోలీస్ అధికారు లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని టీడీపీ తరుపున డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి మాదాల చినకొండలరావు, జిల్లా బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శులు గట్టి శ్రీనివాసరావు, సూరె శ్రీనివాసరావు, జంపని నాగేశ్వర రావు, పామర్తి మోహనరావు, కదిరి ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు మభ్యపెడుతున్న కేంద్ర, రాష్ట్ర పార్టీలు : కేసన శంకరరావు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీలు అణగారిన వర్గాల, ముఖ్యంగా ఓబీసీల న్యాయమైన డిమాండ్లపై మోసపూరి తంగా దొంగాటాడుతూ, దోబూచులాడుతున్నాయని, ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు బుధవారం ఒక ప్రకట నలో విమర్శించారు. "తాము అధికారంలోకి వస్తే జాతీయస్థాయిలో జనగణ నతో పాటు, సమగ్ర కుల గణన చేయిస్తామని, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదనే పరిమితిని ఎత్తేస్తామని, ఓబీసీలకు సామాజిక న్యాయం చేస్తామంటూ" ఇంతవరకు ఓబీసీల గురించి పట్టించుకోని కాంగ్రెస్ అనడం, ఏ మాత్రం నమ్మశక్యంగా లేదన్నారు. 77 ఏళ్ల స్వాతంత్రానంతరం, 60 ఏళ్ల పైబడి కేంద్ర-రాష్ట్రాలలో అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు చావు బతుకుల మధ్య తనను తాను కాపాడుకోవడానికి, తిరిగి అధికారమే పరమావధిగా భావించి, ఈ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓబీసీలకు హామీలను గుప్పించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలాగే "తాను బీసీ ప్రధానినని, తమ బిజెపి పాలనలోనే మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన వారిని రాష్ట్రపతులుగా నియమించా మని, ఎన్నో బిజెపి పాలిత రాష్ట్రాలకు బీసీ ముఖ్యమంత్రిలను చేశామని, తెలంగాణలో పార్టీని గెలిపిస్తే బీసీనే ముఖ్యమంత్రిని చేస్తామన్నా మని, కాబట్టి బీసీలంతా మూకుమ్మడిగా తమకు మద్దతు తెలపాలంటూ" ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, బిజెపి పార్టీలు కోరుకుంటున్నాయన్నారు. కానీ రిజర్వేషన్ వర్గాలకు, ముఖ్యంగా ఓబీసీలకు కాంగ్రెస్ అమలు చేస్తామంటున్న హామీల గురించి, ఎందుకు మాట్లాడటం లేదో, ఆ హామీలను తాము కూడా అమలు చేస్తామని తమ మేనిఫెస్టోలో ఎందుకు చెప్పుకోలేకపోతున్నాయో అర్థం కావడం లేదని కేసన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా, ఓబీసీల అభ్యున్నతి పై మాట్లాడడం రెండు పార్టీలకు తగదని హెచ్చరించారు. జాతీయస్థాయిలో ఓబీసీల ప్రధాన డిమాండ్లైన, చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు, బీసీ మహిళకు సబ్ కోటా నిస్తూ మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ చేయడం, కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం, బీసీల అభివృద్ధికి ప్రతిబంధకంగా ఉన్న క్రీమీలేయర్ విధానాన్ని ఎత్తేయడంలపై, ఈ రెండు పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలలో పెట్టకుండా మౌనం వహించడం ఓబీసీలను మభ్యపెట్టి, మోసగించడానికేనని శంకరరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

తాడికొండలో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీదే అధికారం

విశాలాంధ్ర-తాడికొండ: అసెంబ్లీ ఎన్నికలు జరిగిన ప్రతిసారి తాడికొండలో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీదే అధికారమని ఇప్పటివరకు రుజువైంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశలో సైతం ఈ నానుడి రుజువయింది కనుకనే అందరి దృష్టి తాడికొండ నియోజకవర్గంపై ఉంది. ఇక్కడ ఏ పార్టీ గెలుస్తుంది. ఏ పార్టీ ఓడిపోతుందని అనే దానిపై నిత్యం చర్చలు జరుగుతున్నాయి. గెలుపు ఓటములపై కూడికలు తీసి వేతలు కొనసాగుతున్నాయి. 1978లో గుంటూరు జిల్లాలోని ఏకైక ఎస్సీ నియోజకవర్గ గా తాడికొండ ఏర్పడింది. 1978లో కాంగ్రెస్ పార్టీ నుండి పి.అమృత రావు విజయం సాధించారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. 1983లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా జేఆర్ పుష్పరాజ్ గెలుపొందారు. అప్పుడు టిడిపి అధికారం చేపట్టింది. 1989లో టి.వెంకయ్య కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధిం చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. 1994లో టీడీపీ పొత్తులో భాగంగా సీపీఐ అభ్యర్థి జీవీఎంఈఎల్ఎన్ ప్రసాద్ గెలుపొందారు. ఆనాడు ఎన్టీ రామారావు తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. 1999లో జే ఆర్ పుష్పరాజ్ తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. 2004లో డొక్కా మాణిక్య వరప్రసాద్ గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అధికారులకి వచ్చింది. తిరిగి 2009లో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి అయ్యారు. 2014లో తెనాలి శ్రావణ్ కుమార్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలుపొందారు. టిడిపి అధికారం చేపట్టి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారు. 2019లో వైఎస్ఆర్సీపి నుండి ఉండవల్లి శ్రీదేవి ఎమ్మెల్యేగా గెలుపొందగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. 2024లో ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తారో అని ఓటర్లు ఎదురు చూస్తున్నారు.

తాళ్ళపాక అన్నమయ్య 616వ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-తెనాలి : నేడు (గురువారం) తాళ్ళపాక అన్నమాచార్య 616వ జయంతి సందర్భంగా బోసురోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థాన ప్రాంగణంలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కళావేదిక నందు శ్రీరామలింగేశ్వర భక్త సమాజం వారి ఆధ్వర్యంలో సంకీర్తనార్చన జరుగుతందని టివియస్ శాస్త్రి, కొండపి శ్రీనివాసరావులు తెలిపారు. తెనాలి పరిసర ప్రాంత ప్రజలందరూ విచ్చేసి అన్నమయ్య సంకీర్తనార్చనను ఆస్వాదించి జయప్రదం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో నిరంజన్ శర్మ, శ్రీనివాసరావు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

కమాండ్ కంట్రోల్ రూమ్‌లు తనిఖీ : కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి.లట్కార్ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహిస్తున్న సేవలు గురించి సంబంధిత సిబ్బంది నుంచి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలోని వివిధ సెక్షన్లను పరిశీలించి సిబ్బంది నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ వినాయకం, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పరిశీలన : రిటర్నింగ్ అధికారి

విశాలాంధ్ర-వినుకొండ : సార్వత్రిక ఎన్నికలు 2024 సమాచారం బుధవారం రిటర్నింగ్ అధికారి, 99-వినుకొండ అసెంబ్లీ నియో జకవర్గం అధ్యక్షతన పొలిటికల్ పార్టీ కంటెస్టింగ్ క్యాండిడేట్, ఇండిపెండెంట్ మరియు చీఫ్ ఏజెంట్ల సమక్షంలో వచ్చే నెల 4న జరుగు కౌంటింగ్ ప్రక్రియ గురించి సల హాలు, సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఉప ఖజాన కార్యా లయాన్ని సందర్శించి బాక్సులను పరిశీలించడమైనది. సమావేశంలో నియోజకవర్గ తహశీల్దార్లు, మున్సిపల్ కమీషనర్ టి.కృష్ణవేణి పాల్గొన్నారు.

అల్లర్లకు పాల్పడకుండా ముందస్తు చర్యలు

- ఈపూరు ఎస్సై మహమ్మద్ ఫిరోజ్

విశాలాంధ్ర-ఈపూరు : అల్లర్లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకో వద్దని ఈపూరు ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్ అన్నారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం ఫలితాలు వెల్లడించేం దుకు సమయం ఉన్నందున అల్లర్లు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని ఇనుమెళ్ళ గ్రామంలో కార్డెన్ సెర్చ్ బుధవారం ఎస్ఐ మహమ్మద్ ఫిరోజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో వీధి, వీధిని జల్లెడ పడుతూ ఏమైనా మారణాయుధాలు, నాటు బాంబులు అనుమానమైన వస్తువులు ఉన్నాయని సిబ్బందితో కలిసి గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా గ్రామాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. పోలీసులు కార్డన్ సేర్చ్ నిర్వహిస్తున్న సమయంలో సరైన పత్రాలు లేని 11 ద్విచక్ర వాహనాలు దొరికాయని, వాటిని స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు, యువతకు అలర్లకు పాల్పడితే జరిగే దుష్పరిణామాలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా యువత రాజకీయ అల్లర్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బొల్లాపల్లి ఎస్సై చెన్నకేశవరావు, అడిషనల్ ఎస్సై మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

హైకోర్టును ఆశ్రయించిన మంత్రి అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజక వర్గంలో అవకతవకలు జరిగా యని అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు ఎన్నికల పోలింగ్‌పై ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.సత్తెనపల్లి నియోజక వర్గంలో 236, 237, 253, 254 వార్డుల్లో రీ పోలింగ్ నిర్వహించాలని పిటిషన్ దాఖలు చేశారు. ప్రతి వాదులుగా ఈసీ, సీఈవో సహా ఐదు మందిని చేర్చారు. ఇప్పటికే ఈ బూతులలో రీపోలింగ్ జరిపించాలని రిటర్నింగ్ అధికా రులకు ఆయన వెనుక పత్రం ఇచ్చారు దీనిపై ఎన్నికల సంఘం స్పందించక పోవడంతో బుధవారం రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆయన ఆశ్రయిం చారు. పిటిషన్‌ను ధర్మాసనం రేపు విచారించే అవకాశం ఉందని తెలుస్తున్నది. సత్తెనపల్లి నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో చర్చ జరుగుతున్నది.

మార్కెట్లోకి ఖరీఫ్ విత్తనాలు

విశాలాంధ్ర-కూచిపూడి : తొలకరి వర్షాలు కురుస్తుండడంతో రైతులు వ్యవ సాయ పనులు ప్రారంభించుకోవటానికి సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగానే వరి నారుమడుగులకు విత్తనాలు కొనుగోలులో నిమగ్నమైనారు. ఏటా జూన్ నెలలో రెండవ వారంలో వరి నారిమడులు కోసుకునే రైతులు వర్షాలు ముందస్తుగా కురవటం, పొలాలు నారుమడులకు అనుకూలంగా ఉండటంతో వ్యవసాయ పనులపై దృష్టి సారించారు. కాగా ప్రైవేట్ మార్కెట్లోకి సబ్సిడీ లేకుండా విత్తనాలు రావడంతో కొనుగోలు చేసి విద్యుత్ బోరులక్రింద, ఆయిల్ యింజనుల కింద వరి సాగు చేసే రైతులు వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు.మొవ్వ మండలంలోని పెదపూడిలో వాసవి సీడ్స్ విక్రయాల ఏజెన్సీ లో లైసెన్స్ దారుడు అయాచితుల జయ రవికుమార్ అమ్మకాలు ప్రారంభ మైనాయి. సబ్సిడీపైవరి వంగడాలు ఎప్పటికి వస్తాయో వారికే తెలియని పరిస్థితి ఏర్పడింది. ఈ దశలో ప్రైవేట్ మార్కెట్లో డీలర్ల వద్ద కొనుగోలుకు రైతులుఆసక్తి కనబడుటడంతో అప్పుడేడిమాండ్ పెరిగింది.

భారతదేశంలోని 240 కేంద్రాలలో కొత్త బ్యాచ్‌లను ప్రారంభించిన బైజూస్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని అతిపెద్ద, శక్తివంత మైన లెర్నింగ్ సెంటర్‌ల నెట్‌వర్క్ బైజూస్, 2024-25 అకడమిక్ సెషన్ కోసం వారి 240 స్థానాల్లో పూర్తి స్వింగ్‌లో బ్యాచ్‌లను ప్రారంభించాయి. బీటీసీలు కె-12 విద్యార్థుల కోసం తరగతి గది ఆధారిత ప్రోగ్రామ్‌లను అంది స్తాయి. బైజూస్ యొక్క మొత్తం డిజిటల్ లెర్నింగ్ యూనివర్స్‌కు యాక్సెస్‌తో అనుబంధం ఉంది. ప్రస్తుత విద్యా సంవత్సరానికి, బైజూస్ బీటీసీలకు వార్షిక రుసుమును కేవలం రూ. 36 వేలకు తగ్గించింది. బైజూస్ కూడా ఉపాధ్యాయుల పాత్రపై బలమైన ఆసక్తిని కనబరిచింది. గత రెండు నెలల్లో రోజుకు దాదాపు 1200 దరఖాస్తులను స్వీకరించింది.

అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

◆ జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేష్ బి.లట్కార్

విశాలాంధ్ర-నరసరావుపేట : సార్వత్రిక ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులు తమ నియోజక వర్గాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి శ్రీకేష్ బి లట్కార్ అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ కార్యకర్తలకు కూడా సూచించాలని కోరారు. బుధవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో గుర్తింపు పొందిన ప్రధాన పార్టీలు వారి వారి ఏజెంట్లను నియమకానికై ఫామ్-18ల ద్వారా రెండు సెట్లను త్వరితగతిని అందించాలన్నారు. ఒక సెట్‌ను పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి పంపించి వెరిఫై చేయడం జరుగుతుందన్నారు. ఎటువంటి కేసులు లేని వారిని మాత్రమే ఏజెంట్‌గా నియమించడం జరుగుతుందన్నారు. జేఎన్టీయూ కౌంటింగ్ కేంద్రం చుట్టూ మూడంచెల భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల లోపు ఎవరి వాహనాలకు అనుమతులు లేవని ఆయన అన్నారు. గుర్తింపు కార్డులు ఉన్నవారిని మాత్రమే అనుమతించడం జరుగుతుందన్నారు. జేఎన్టీయూ మెయిన్ గేటు వద్ద 24 గంటలు పనిచేసే విధంగా పెద్ద స్క్రీనును ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అన్ని స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి సీసీ కెమెరాల సర్వైలెన్స్ ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోస్టల్ బ్యాలెట్లు మూడు రకాలు ఉన్నాయని, ఒకటి ఉద్యోగస్తులది, రెండవది హెూమ్ ఓటింగ్, మూడు సర్వీస్ ఓటర్‌లని ఆయన అన్నారు. పోస్టల్ బ్యాలెట్లు పెదకూరపాడు నియోజకవర్గానికి సంబంధించి పోలీస్ స్టేషన్లో, చిలకలూరిపేట నియోజకవర్గానికి సంబంధించి చిలకలూరిపేట పోలీస్ స్టేషన్‌లో, నరసరావుపేట నియోజకవర్గానికి సంబంధించి ట్రెజరీలో, సత్తెనపల్లి నియోజకవర్గానికి సంబంధించి సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్ అధీనంలో, వినుకొండ నియోజకవర్గానికి సంబంధించి వినుకొండ ట్రెజరీలో గురజాల నియోజకవర్గం సంబంధించి పోలీస్ స్టేషన్‌లో..మాచర్ల నియోజకవర్గానికి సంబంధించి పోలీస్ స్టేషన్లో భద్రపరచడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్లన్నిటిని జూన్ మూడో తారీఖున సాయంత్రం నాలుగు గంటలకు కట్టుదిట్టమైన భద్రత నడుమ జేఎన్టీయూ కౌంటింగ్ సెంటర్‌కు తరలించడం జరుగుతుందన్నారు. రానున్న రెండు రోజులలో కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఉదయం ఎనిమిది గంటలకు మొదలవుతుందని, ఈవీఎంల కౌంటింగ్ కూడా మొదలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈవీఎంలు పగలగొట్టిన అభ్యర్థులపై అనర్హత వేటు వేయాలి : జొన్నలగడ్డ

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు పోలింగ్ రోజున బూతుల్లోకి వెళ్లి ఈవీఎం ధ్వంసం చేసిన వారిపై శాఖాపరమైన చర్యలతో పాటు భవిష్యత్తులో ఎన్నికల్లో పోటీ చేయకుండా శాశ్వత ంగా అనర్హత వేటు వేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి, పార్టీ జిల్లా అధ్య క్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం పల్నాడు జిల్లా సత్తెన పల్లిలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయా లేదా తెలుసుకునే ఒదుకు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు రాచమార్గంగా పోలింగ్ బూతులోకి వెళ్లే అధికారాన్ని, రాజ్యాం గాన్ని అనుసరించి ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. లోపలకెళ్లి ఓటింగ్ సరళి తదితర విషయాలు పరిశీలించాలే గాని ఈవీఎంలు పగలగొట్టడానికి కాదని పేర్కొన్నారు. అభ్యర్థి వ్యవహార శైలి రాజ్యాంగానికి విరుద్ధంగా ఉంటే అతన్ని భవిష్యత్తులో ఎన్నికల్లో పాల్గొనకుండా బహిష్కరించేలా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల కమీషన్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంలు పగలగొడుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో రెండ్రోజులుగా చక్కర్లు కొడుతున్నా యన్నారు. ప్రజాప్రతినిధి, మాజీ విప్‌లి అయినటువంటి పిన్నెల్లి ఇటువంటి ఘటనలకు పాల్పడటం హేయమైన చర్యన్నారు. భవిష్యత్తుల్లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా శాశ్వతంగా ఎన్నికల్లో పోటీ చేయకుండా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా గుంతకల్లు టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థి మధుసుధన్ గుప్తా కూడా ఈవీఎం పగలగొట్టిన వీడియో చక్కర్లు గోదుతున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల రోజు అభ్యర్థులు ఎక్కడైన ఇటువంటి ఘటనలకు పాల్పడుతే వారందరి పైన శాఖాపరమైన చర్యలతో పాటు శాశ్వత అనర్హత వేటు వేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వినుకొండ టౌన్ ఎసై కత్తి స్వర్ణలతకి వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ వినుకొండ నియోజకవర్గం సమితి నాయకులు ఈ సందర్భంగా సీపీఐ వినుకొండ నియో జకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వినుకొండ పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుండి మార్కా పురం రోడ్డు చెక్‌పోస్టు దాకా, బోసుబొమ్మ సెంటర్ నుండి ఏనుగుపాలెం రైల్వే గేటు దాకా, శివయ్య స్థూపం దగ్గర నుండి మున్సిపల్ ఆఫీస్ దాకా, ఆంధ్ర బ్యాంకు, స్టేట్ బ్యాంకు, లాయర్ స్ట్రీట్ ఏరియాల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్ తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నడిరోడ్డు మీదే బాటసారులు మోటార్ సైకిల్ ఆపి ట్రాఫిక్‌కి తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని ఆటోలు చిరు వ్యాపారులు నాలుగు చక్రాల బండ్లు వారు రోడ్లకు అడ్డంగా వాహ నాల ఆపి ట్రాఫిక్‌కి తీవ్ర అంతరాయం కలిగిస్తున్నార న్నారు.అదేమని ప్రజలు ప్రశ్నిస్తే వారిపైన తిరుగుబడు తున్నారని కనీసం అంబులెన్స్ రావడానికి కూడా దారి ఇవ్వకుండా నడి రోడ్లపై వాహనాలు నిలిపి ప్రజలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారన్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని సీపీఐ పార్టీ విను కొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో వినుకొండ పోలీస్ స్టేషన్‌లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది". ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, సోమవరపు దావీదు, ఎస్.కె మస్తాన్‌వలి, ధారా సాంబయ్య, భాస్కర్, అనీలు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ఎమ్మెల్యేలను కఠినంగా శిక్షించాలి

♦ పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిని అనర్హులుగా ప్రకటించాలి
♦ టీడీపీ జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్

విశాలాంధ్ర-నరసరావుపేట : సార్వత్రిక ఎన్నికల్లో అక్రమాలు, అరాచకాలకు పాల్పడిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఎన్నికల కమీషన్‌ను డిమాండ్ చేశారు. నరసరావుపేటలోని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం కొమ్మాలపాటి పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలకు ప్రసాదించిన ఓటు హక్కుకు భంగం కలిగించే విధంగా మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వ్యవహరించార న్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలు అతిక్రమించి పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రం 202తో పాటు మరో కొన్ని కేంద్రాల్లో ఈవీఎం మిషన్లు ధ్వంసం చేశారు. అతని వికృత చేష్టలను అడ్డుకున్న తమ పార్టీ ఏజెంట్లు, కార్య కర్తలపై దాడులకు పాల్పడ్డారన్నారు. పోలింగ్ రోజు, ఆ మర్నాడు నియోజక వర్గంలోని పలు చోట్ల దాడులు చేసి, వాహనాలు దహనం చేశారు. పిన్నెల్లి బ్రదర్స్‌ని ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా ప్రకటించడంతో పాటు కౌంటింగ్ ప్రక్రియ నుంచి తొలగించాలని, గుర జాల నియోజక వర్గంలో కాసు మహేష్ రెడ్డి రౌడీలతో హల్ చల్ చేసి ఓటర్లను భయభ్రాంతు లకు గురిచేసి నట్లు తెలిపారు. సత్తెనపల్లి నియోజక వర్గంలో మంత్రి అంబటి రాంబాబు కూడా ప్రత్యే క్షంగా గొడవలకు పాల్పడ్డాడని, ఆయన ఘర్షణలను రెచ్చగొట్టే విధంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రౌడీలను ప్రోత్సాహిం చినట్లు ఆరోపించారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈసీ ఆదేశాలు ధిక్కరిం చాడని, పోలీసు గృహ నిర్బంధం నుంచి ఎమ్మెల్యే గోపిరెడ్డి తప్పించుకుని మా పార్టీ అభ్యర్థి చదల వాడ అరవింద బాబుపై స్వయంగా దాడికి పాల్పడ్డాడి నట్లు పేర్కొన్నారు. మీసం తిప్పి తొడ గొట్టి వైఎస్సార్ రౌడీలను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించి, దాడులకు పాల్పడ్డారని, ఇవి ఆరోపణలు కాదని, వీడియో, ఇతర సాక్షాలున్నాయని చెప్పారు. వైఎస్సార్ పార్టీ ఎమ్మెల్యేలను అరెస్టు చేసి శిక్షించా లని, వారందరిపై అనర్హత వేటు వేయా లని కొమ్మాలపాటి డిమాండ్ చేశారు.

పోలీసుల అదుపులో ఎమ్మెల్యే పిన్నెల్లి?

ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

విశాలాంధ్ర-నరసరావుపేట: ఈవీఎంను ధ్వంసం చేసి, హింసాత్మక ఘటనలకు పాల్పడిన కేసులో మాచర్ల వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు హైదారాబాద్‌లో బుధవారం అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.. ఏపీ పోలీసులు, తెలంగాణ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముమ్మరంగా గాలించి సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ సమీపంలోని ఓ కంపెనీ గెస్ట్‌హౌస్‌లో అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇస్నాపూర్ లోకేషన్ గురించి మాచర్ల పోలీసులు.. పటాన్‌చెరు పోలీసుల సహకారం తీసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకోగలిగినట్టు సమచారం. పిన్నెల్లి అరెస్టుపై ఇప్పటి వరకు పోలీసులు ఎలాంటి ప్రకటన చేయలేదు. పోలింగ్ రోజు మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రెంటచింతల మండలం పాల్వాయిగేటు (పోలింగ్ కేంద్రం 202)లో ఈవీఎంను ధ్వంసం చేసిన ఎమ్మెల్యేపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఐపీసీ, ప్రజాప్రాతినిధ్య చట్టం, పీడీపీపీ చట్టాల పరిధిలో 10 సెక్షన్లతో పిన్నెల్లిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఐపీసీ కింద 143, 147, 448, 427, 353, 452, 120బి, ఆర్పీ చట్టం 131, 135 సెక్షన్లతో కేసులు నమోదయ్యాయి. ఈనెల 20నే పిన్నెల్లిపై కేసులు నమోదు చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

అంబటికి ఘోర పరాజయం తప్పదు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : మంత్రి అంబటి రాంబాబు అబద్దాల పుట్ట అని మరొకసారి ఋజువు అయిందనీ, అంబటి ఘోర ఓటమిని ముందుగానే గ్రహించి తన ఓటమిని ముందుగానే ఇతరులపై నెట్టే ప్రయత్నం చేస్తున్నారని, పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో పల్నాడు జిల్లా పోలీసు వైఫల్యం లేదా పక్షపాత ధోరణితో వ్యవహరించారు. పల్నాడు జిల్లాలో జరిగిన వరుస సంఘట నలలో ఎవరి పాత్ర ఉన్నదో ప్రస్ఫుటం అయ్యిందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం యొక్క నిష్పక్షపాత ధోరణి వలన పల్నాడు జిల్లాలో జరిగిన సంఘటనలలో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయన్నారు. అంబటి రాంబాబు నోరు తెరిస్తే అబద్దాల పుట్ట అని, తనకు ఉన్న పెద్ద గొంతుతో పెద్దగా పదే, పదే కేకలు వేసినా అబద్ధాలు చెప్పినా నిజం నిప్పులాంటిదన్నారు. వాస్తవానికి జరిగిన గొడవలన్నింటికీ వైసీపీ కార్యకర్తలు నాయకులు సాక్షాత్తు ఎమ్మెల్యేలే కారణమన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గం యొక్క విషయా నికి వస్తే అంబటి రాంబాబు తన యొక్క ఘోర ఓటమిని ముందుగానే పసి కట్టి దాన్ని ఇతరులపై అధికారులపై నెట్టాలని ఇప్పటినుండే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.

సృజనాత్మకత పెంచేందుకు నీతి కథలు దోహదం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సృజనాత్మకత శక్తిని పెంచుకునేందుకు కథలు ఎంతో దోహదపడతాయని, కథల ద్వారా పిల్లలు సృజనాత్మకత శక్తి పెంచుకోవాలని ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయాధికారి వెంకటేశ్వరరావు అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం గుంటూరు ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో పిల్లలకు కథలు, కథానికలు చెప్పారు. ఈ కార్యక్రమంలో 19 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

పాడి రైతులకు ప్రోత్సాహం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరులోని స్థానిక గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం నందు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పదవి బాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భముగా జిల్లా పాలకవర్గ సభ్యులు వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు, అర్జా వెంకట నగేష్ లు గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రంలో కేక్ కట్ చేసి చైర్మన్ చలసాని ఆంజనేయులు కి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బారావు మాట్లాడుతూ చలసాని ఆంజనేయులు చైర్మన్ గా భాధ్యతలు స్వీకరించిన తరువాత ఈ ఐదు సంవత్సరాల కాలంలో రూ.54 ఉన్న పాల సేకరణ ధరను పలు దఫాలుగా రూ.80 చేశారని, ఈ ఐదేళ్ల కాలంలో బోనస్ రూపేణ రూ.250 కోట్లు పాడి రైతులకు చెల్లించారని, వార్షిక టర్నోవర్ రూ.712 కోట్ల నుండి రూ.1196 కోట్లకు పెంచినట్లు తెలిపారు. కొత్తగా పాల ఉత్పత్తుల భవనం ప్రారంభించుట అదే విధంగా వీరవల్లిలో నూతన పాల ఫ్యాక్టరీలను సకాలంలో ప్రారంభించుట జరిగినది అని తెలిపారు. అనంతరం అర్జా వెంకట నగేష్ మాట్లాడుతూ పాడి రైతు సంక్షేమంలో భాగంగా క్షీరబందు ద్వారా 8 కోట్ల ఖర్చుతో 1543 మరణించిన పాడి రైతు కుటుంబాలకు ఆసరాగా రూ 50,000/- ఇవ్వడం జరిగిందని, ఐదు కోట్ల ఖర్చుతో 2266 పాడి రైతు కుటుంబాల్లో వివాహం సందర్భంగా సమితి ఆశీర్వాదం క్రింద 20,000 రూపాయల విలువగల బంగారు నాణెం ఇవ్వడం, నాలుగు కోట్ల ఖర్చుతో పసు జాతి అభివృద్ధికి మేలు జాతి వీర్యం సరఫరా చేయటం, 11 కోట్ల ఖర్చుతో పాడి పశువుల అత్యవసర వైద్య సదుపాయం అందించడం వంటి ఎన్నో బృహత్తర కార్యక్రమాలు నిర్వహించి చలసాని ఆంజనేయులు గారు కృష్ణామిల్క్ యూనియన్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు.

పట్టణంలో పోలీసుల సోదాలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఇటీవల ఎన్నికల సందర్భ ంగా పల్నాడు ప్రాంతంలో జరిగిన అల్లర్లను దృష్టిలో ఉంచుకొని సత్తెనపల్లి పోలీసులు పట్టణంలోని బోయ కాలనీ, రాజుల కాలనీ, ప్రాంతాల్లో బుధవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పట్టణ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పలు గృహాలను తనిఖీ చేశారు. అనుమానిత ప్రాంతా లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎరువుల దిబ్బలు, గడ్డివాములు చెత్తా చెదారం నిల్వ ఉండే ప్రాంతాలను మారణాయుధాలు ఏమైనా ఉన్నాయే మోనని పరిశీలించారు. సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ సత్తెనపల్లిలో పోలీసుల కార్డన్ సెర్చ్ పట్టణం రాజుల కాలనీలో పోలీ సులు కార్డన్ సెర్చ్ నిర్వహించామన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటన జరిగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీ లలో, ఎస్సైలు సంధ్యారాణి, సత్యనారాయణ ఏఎస్సైసుబ్బారావు పాల్గొన్నారు.

ముగిసిన పశు సంవర్ధక సహాయకుల శిక్షణ

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : పశు సంవర్ధక సహా యకులకు గత 45 రోజులుగా శిక్షణ కల్పి స్తున్నామని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కోర్స్ కో- ఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీనివాస మూర్తి అన్నారు. వీరందరికీ విను కొండలోని ప్రాంతీయ పశు వైద్యశాల పరిధిలో 35 మందికి 45 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం బుధవారంతో పూర్తయి ందని వీరందరూ శిక్షణ అనంతరం తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో పని చేయనున్నట్లు పి.శ్రీనివాసమూర్తి తెలిపారు. శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా పశుసంవర్ధక సహాయకులు చేయవలసిన విధులు బాధ్యతలు గురించి వివరించామన్నారు. శిక్షణా కార్యక్ర మంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన శిరీష మేఘన మెర్సీలను ఘనంగా సత్కరించి బహుమ తులను అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

రెండవ రోజు నిరసన చేస్తున్న చదలవాడ

విశాలాంధ్ర-నరసరావుపేట : నరసరావుపేట నియోజక వర్గంలో టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండిస్తూ రెండవరోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. డాక్టర్ అరవిందబాబు మాట్లా డుతూ ఎన్నికల రోజున జరిగిన హింసాత్మక సంఘటనలను ప్రేరేపించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వారి అనుసురులపై ఎటువంటి చర్యలు చేపట్ట కుండా కేవలం కక్షపూరితంగా టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలను, నాయకులను అక్రమ అరెస్టులు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నారని అన్నారు. నేటి వరకు ఘర్షణకు పాల్పడిన వైఎస్సార్‌సీపీ నాయకులను గాని, కార్యకర్తలు యదేచ్ఛగా తిరుగుతున్నా పోలీసులు ఎటువంటి అరెస్టులు చేయలేదని, ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఇప్పటికీ కూడా పోలీసుల వైఎస్సార్‌సీపీ కార్యకర్తలువలె పని చేస్తున్నారని అన్నారు. తక్షణమే ఎస్పీ ఘర్షణకు పాల్పడిన వైఎస్సార్‌సీపీ నాయకు లను, కార్యకర్తలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఘర్షణకు పాల్పడిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని, పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఈవీఎం బాక్సును పగలగొట్టిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి లాంటి దుర్మార్గులను అరెస్టు చేయాలని కోరారు. ఘర్షణలో లేని వారి పేర్లను కేసులలో జతపరిచి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందిపాలు చేయడం సరికాదని హితవు పలికారు. అలాగే ఈ ఘర్షణ జరిగిన సమయంలో వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేసిన విధ్వంసం చూస్తూ ఊరుకున్న పోలీసు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని డాక్టర్ అరవింద బాబు కోరారు.

కోలాటంలో ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-పెదకూరపాడు: జన చైతన్య సమితి ఆధ్వర్యంలో 12 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల బాలబాలికలకు మహిళలకు వేసవి ఉచిత కోలాటం శిక్షణ ఈ నెల 23వ తేదీ ఉదయం 9:30 గంటలకు నుండి పల్నాడు జిల్లా నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని కాకతీయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ప్రారంభించనున్నట్లు కోలాటం మాస్టారు జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివ రావు బుధవారం తెలిపారు. పెదకూరపాడు పరిసర గ్రామాల ప్రజలు ఈసదావకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడులో మొదటి బ్యాచ్ ప్రారంభమవు తుందని ఆయన వివరించారు. వివరాలకు 9885 557987, 8886777767 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన Shubham Housing Development Finance Co., Ltd., Guntur, వారి సూచనలమేరకు యావ న్మందికీ తెలియజేయునది ఏమనగా, మాక్లయింటు వద్దకు పల్నాడుజిల్లా, చిలకలూరిపేట (పోస్ట్ఈమం), గుండయ్యతోట, డోర్.నెం.30-225 కాపురస్తులు ధరణికోట రాజశేఖర్ గారి భార్య రజిని గారికి దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ది.19-02 -2024న విక్రయ దస్తావేజు నెం.10805/2024 యస్.ఆర్.ఓ. చిలకలూరిపేటగా క్రయం పొంది సర్వ హక్కులతో అనుభవిం చుచూ ఋణంకొరకు మాక్లయింటును సంప్రదించియున్నారు. అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజులు విక్రయ ద.నెం. 3916/2015 శిఖాకొల్లి కుసుమాంబ గారి పేరుతో మరియు రద్దు దస్తావేజు నెం.5481/2018 గుళ్ళపల్లి ఫర్వీన్ గార్ల పేరుతో చిలకలూరిపేట యస్.ఆర్.ఓ.లో రిజిష్టరుకాబడిన దస్తావేజులు పోయినవని, దొరకలేదని, దొరికినవారు తెచ్చి ఇవ్వగలరని తెలుపుచూ మాక్లయింటును ఋణముకొరకు సంప్రదించి యున్నందున దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై గాని, పోయిన దస్తావేజులుపై గాని, ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాతపూర్వ కంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించి లోను మంజూరు చేయబడును మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు, వగైరాలు మాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు:నరసరావుపేట రి.డి., చిలకలూరిపేట సబ్.డి యిలాక చిలకలూరిపేట మున్సిపల్ పరిధిలోని 1వ బ్లాకులో చేరిన పురుషోత్తమపట్నం గ్రామ డి.నెం.116రు దాఖలా చిలకలూరి పేట మున్సిపాలిటీ వారి డోర్.నెం.1-1084రుగా గల ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.**తూర్పు:** షేక్ దాన్ బాష వగైరాల ఆస్తి హద్దు, **దక్షిణం:**బత్తుల రామేశ్వరి గారి యింటి హద్దు, **పడమర:** మున్సి పల్ బజారుహద్దు, **ఉత్తరం:**షేక్ సుభానిగారి యింటి హద్దు. ఈ హద్దుల మధ్య చ.గ.48.4రుకు సరియగు చ.మీ.40.65ల్ల విస్తీర్ణము గల ఖాళీ నివేశన స్థలము మాత్రమే.

M/s.Kotamraju Law Associates,
D.No.87-142/1, Sambasiva Nagar, Lalpuram Road, Chuttugunta, Guntur. Cell: 9490343123